www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -250 శనివారం13 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distirets

## పంచాయితీ ఫలితాలతో

# కాంగ్రెస్ పతనం

**44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ**

**వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది**

**పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్,**డిసెంబర్, 12 ప్రజావినికిడి**

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో...



## హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

**సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ**





2లో.

## డిజిటల్ పద్ధతిలో

# 'జనాభా లెక్కింపు'

**జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్... అదే సమయంలో కులగణన కూడా!**

**2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ**

**దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన**

**జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం**

**స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం**



**డిసెంబర్, 12 ప్రజావినికిడి**

దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 'మిగతా 2లో...



## విమాన టిక్కెట్ ధరలపై

# నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**



న్యూఢిల్లీ,**డిసెంబర్ 12:**విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల మిగతా 2లో...

## 10 మంది

## లోయలో పడ్డ బస్సు..

# దుర్మరణం

**అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**

అల్లూరిజిల్లా,**డిసెంబర్, 12 ప్రజావినికిడి**

అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లిమిగతా 2లో...







## అంధుల మహిళా క్రికెటర్లకు పవన్

# అభినందనలు

**ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత**

**క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ**

**కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు**

అమరావతి,**డిసెంబర్, 12 ప్రజావినికిడి**

ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్,మిగతా 2లో...

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త

# సుబ్రమణియన్ భేటీ

**మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం**

హైదరాబాద్**డిసెంబర్, 12 ప్రజావినికిడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే 'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు మిగతా 2లో...



## సిట్ ఎదుట ప్రభాకర్‌రావు సరెండర్

**ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసంపై విచారణ**

హైదరాబాద్**డిసెంబర్, 12 ప్రజావినికిడి** ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారుమిగతా 2లో...



# ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా

**తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా**

**బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా**

**పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు**

**పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా**

**తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు**

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు**

2లో.



# డిజిటల్ పద్ధతిలో 'జనాభా లెక్కింపు'

(మొదటి పేజీ తరువాయి)
ఇళ్ల జాబితా, గృహ గణన' చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు.

**తొలి డిజిటల్ సెన్సస్... అనేక కొత్త ఫీచర్లు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది. ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్ ' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది. ఈసారి ప్రజలకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది.

**అమలు, ప్రయోజనాలు:**ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్-యాజ్-ఎ-సర్వీస్' విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం.

# పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

(మొదటి పేజీ తరువాయి)
పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుద్ధ్యం, చివరికి ట్రాక్టర్లలో డీజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు.

# లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)
వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు. ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా

హైదరాబాద్,**డిసెంబర్, 12 ప్రజావినికిడి** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు. తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్లు విరగ్గొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్లు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా.

వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు ఢిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను అని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. గురువారం నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.



# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)
ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

# విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)
డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు. కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 రూట్లలో టికెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫుర్సత్' స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో అఖిలేశ్ యాదవ్

## సిఎం రేవంత్, కెటిఆర్‌లతో వేర్వేరుగా భేటీ

హైదరాబాద్,**డిసెంబర్, 12 ప్రజావినికిడి**

నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్ భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు. అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.

# సిట్ ఎదుట ప్రభాకర్‌రావు సరెండర్

(మొదటి పేజీ తరువాయి)
. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఏడాది మే 29 నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించ నుంది. ఆ తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఉన్నతన్యాయస్థానం కీలక

# ఎస్పీ విగ్రహం పెడితే కూల గొడుతాం

## టీయూజేఏసీ రాష్ట్ర అధ్యక్షులుతుమ్మల ప్రపుల్ రామ్ రెడ్డి



**ప్రజా వినికిడి,(నాంపల్లి):** రవీంద్ర భారతిలో ఆంధ్ర సినీ గాయకుడు బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేస్తే కూల గొడుతామని టీయూజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రామ్ రెడ్డి ప్రభుత్వానికి హెచ్చరించారు. హైదరాబాద్ నాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రపుల్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ కలలకు వేదికైన రవీంద్ర భారతిలో బాల సుబ్రమణ్యం విగ్రహం పెట్టడం క్షమించరానిదన్నారు. ఆంధ్రులు చేస్తున్న ఇలాంటి పనులను తెలంగాణ ఉద్యమకారులు ఖచ్చితంగా అడ్డుకుంటారని తేల్చి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహం పెడుతామని రోశయ్య విగ్రహాన్ని పెట్టడం, దీన్ని అవకాశంగా తీసుకుంటున్న ఆంధ్ర సినీ పెద్దలు రాజకీయ నాయకులు చాప కింద నీరులా తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. 12 రాష్ట్రాల తెలంగాణ స్వరాష్ట్రంలో ఇక్కడి సిని కళాకారులకు, కవులకు, ప్రజల కోసం పని చేసిన మహోన్నత వ్యక్తులకు తగిన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాశరధి, చుక్కసత్తయ్య, పైడీజే రాజు, కత్తుల కాంతారావు, ప్రభాకర్ రెడ్డి, సి. నారాయణ రెడ్డి, చక్రి, వేణుమాధవ్, ప్రత్యూష ఇలా అనేక మందికి స్థూపాల నిర్మాణం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ దశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించాలన్నారు. లేని యెడల తెలంగాణ ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని సీఎం గుర్తుంచుకోవాలన్నారుతెలంగాణ ఉద్యమకారులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ఆంధ్ర రాజకీయ పోకడలను సహించబోమని అన్నారు. రవీంద్ర భారతిలో బాల సుబ్రమణ్యం విగ్రహం పెడితే కచ్చితంగా అడ్డుకుంటామని ఆ విగ్రహాన్ని కూల గొడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు సుల్తాన్ యాదగిరి, తెలంగాణ క్రాంతి దళ్ పృధ్వి, తెలంగాణ సినిమా వేదిక మోహన్ బైరాగి, లారా, కళ్లెపు చంద్రన్న ప్రసాద్, వేముల యాదగిరి, సుజ్జి, బాకారం లావణ్య, లక్ష్మి, లలిత, జానకి రెడ్డి, రాజేష్, సరళ, ప్రమీల, స్వరూప, బాల లక్ష్మి, అరుణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల నుండి అయ్యప్ప స్వాములకు దుప్పట్లు పంపిణీ



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** బీసీ విద్యార్థి విభాగం నాయకుడు గుర్రం రాజశేఖర్ గంగపుత్ర ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ఐదేండ్ల నుండి దుప్పట్లను పంపిణీ చేస్తున్నారు. పటేల్ నగర్ లో జరిగిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పూజానంతరం రాజశేఖర్ 100 మంది అయ్యప్ప స్వాములకు భోజనానంతరం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప దీక్ష పరమ పవిత్రమైనదని అన్నారు. దీక్ష తీసుకున్న స్వాములకు తన వంతుగా దుప్పట్లను అందజేస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లుగా ప్రతి ఏడాది స్వాములకు తాను దుప్పట్లను పంపిణీ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అంబటి యాదగిరి రాజు, తిరుపతి గుప్త, మహేశ్వరి, నూతి విజయ్ కుమార్, తిరుపతి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలి


### కార్పొరేటర్ విజయ్



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పెట్ డివిజన్ రఘునాథ్ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి పర్యటించి స్థానికంగా చెత్తాచెదారం ఉండడంతో, సంబంధిత సిబ్బందిని పిలిపించి ఎప్పటికప్పుడు చెత్తని తొలగించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు. ప్రజలు కూడా చెత్తని చెత్త సేకరించే బండ్లలోనే వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ పాషా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజైయ్ ముదిరాజ్, బొట్టు మహేష్ గౌడ్, సంతోష్ చారి, స్థానిక నాయకులు అరుణ్ కుమార్, సాయి, చెడ్డిపల్లి జగన్, భాస్కర్, కిషోర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొడిగె కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా 18వ మహా పడిపూజ





**ప్రజావినికిడి,(చంపాపేట్):** చంపాపేట్ సామ నర్సింహారెడ్డి గార్డెన్లో బొడిగె కార్తీక్ గౌడ్ నిర్వహించిన 18వ మహా పడిపూజ భక్తి పూర్వకంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ మహా పడిపూజకు ముఖ్య అతిథులుగా ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సురేందర్ రెడ్డి హాజరై అయ్యప్ప ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాల పంపిణీ జరిపారు. దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక అలంకరణ, దీపాలంకరణ ఆకట్టుకుంది. స్థానికులుభక్తులు కలిసి నిర్వహించిన సేవాకార్యక్రమం కూడా విశేషంగా నిలిచింది. ప్రతి సంవత్సరం నిర్వహించే మహా పడిపూజను మరింత ఘనంగా చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## పంచాయతీ రాజ్ పర్యవేక్షణాధికారికి అభినందనలు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనరేట్ లో సూపరింటెండెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కాసుల క్రాంతి కిరణ్ కు పలువురు జర్నలిస్టు నేతలు అభినందనలు తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర నాయకులు జే. ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులు శుక్రవారం ఆయనను కలిసి బొకే శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. మొన్నటి వరకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దగ్గర పీఏ గా పనిచేసిన క్రాంతి కిరణ్ బదిలీ పై పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు తీసుకున్నారు.

# కాంగ్రెస్ కంచుకోటకు పూర్వ వైభవం..!

రేస్ లో గెలిచాడు.. బేస్ నిలబెట్టాడు.. -వ్యూహరచనతో పల్లెల్లో పట్టు సాధించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..


షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా.. -గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్.. - రెండు స్థానాలతో సరిపెట్టుకున్న బిజెపి

ఒక స్థానానికి (సీపీఐ) కామ్రేడ్.. -మరొక స్థానంలో తటస్థం -కనిపించని స్వతంత్ర అభ్యర్థుల హవా..


ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. కాంగ్రెస్ శ్రేణులు -86 స్థానాల్లో కాంగ్రెస్-64 స్థానంలో బిఆర్ఎస్ 2 బిజెపి, 1సీపీఐ, మరొకరు తటస్టం..



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ప్రజావినికిడి,(షాద్ నగర్): ఒకప్పుడు పల్లెల్లో ప్రతిచోట కాంగ్రెస్ కోట.. కానీ బీఆర్ఎస్ వచ్చాక చాలా చోట్ల కాంగ్రెస్ కోటలు బద్దలయ్యాయి.. ఎక్కడ చూసినా గులాబీ గుబాళింపులే కనిపించాయి.. తాను కాంగ్రెస్ తరపున రంగంలోకి దిగాక క్రమక్రమంగా గ్రామాల్లో పట్టు సాధిస్తూ వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామాల్లో పార్టీలో ఉనికి సంబంధించి అత్యంత కీలకమైన సర్పంచ్ ఎన్నికల ద్వారా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చాడనే చెప్పాలి. తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఈ విషయాన్ని మరోసారి రుజువు చేశాయి. కొన్ని చేదు అనుభవాలు ఎదురైనప్పటికీ అన్నింటినీ దాటుకొని అత్యధిక స్థానాలతో తమ సత్తా చాటారు. దీనితో కాంగ్రెస్ శ్రేణులు సంతోషంగా ఉన్నారు. ఇది వన్ మ్యాన్ ఆర్మీలా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యూహరచన, రాజకీయ చతురత కారణంగానే సాధ్యమైందని పార్టీ సీనియర్లు అంటున్నారు. ఒక్కసారి అసెంబ్లీలో సర్పంచ్ ఎన్నికల పూర్తి చిత్రాన్ని పరిశీలిస్తే..

### కాంగ్రెస్.. అదుర్స్..

షాద్ నగర్ నియోజకవర్గంలో 153 పంచాయతీలకు గాను 148 పంచాయతీలలో ఎన్నికలు జరిగాయి. మిగతా ఆరు ఏకగ్రీవం అయ్యాయి. ఇది ఏకగ్రీవం కావడంలోనూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలకపాత్ర పోషించారు. ఇక ఎన్నికల పరంగా గ్రామీణ ప్రాంతాలలో రకరకాల వ్యూహాలతో ప్రత్యర్థులను చిత్తు చేసే విధంగా ముందుకు సాగారు. ఈ క్రమంలో 153 స్థానాలకు గాను 86 స్థానాలను తన వశం చేసుకొని అత్యధిక స్థానాలతో అగ్ర పథాన నిలిచింది కాంగ్రెస్ పార్టీ. అయితే తగ్గేదేలే అంటూ పలుచోట్ల గట్టి పోటీ ఇచ్చిన బీఆర్ఎస్ 64 స్థానాలను తను బలపరిచిన గ్రామాలను సొంతం చేసుకుంది. అన్ని స్థానాల్లోనూ పోటీ చేస్తామని ముందుగా ప్రకటించిన భారతీయ జనతా పార్టీ చివరికి కొన్ని స్థానాలకే పరిమితమైంది. ఇందులో రెండు స్థానాలను మాత్రమే సాధించుకోగలిగింది. ఇక ఒక స్థానాన్ని సిపిఐ, మరో స్థానాన్ని స్వతంత్ర అభ్యర్థి దక్కించుకోగలిగారు. మొత్తానికి పలుచోట్ల అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, కొన్నిచోట్ల గట్టి పోటీతో గట్టెక్కి కాంగ్రెస్ తన బలాన్ని నిరూపించుకుంది. ఓవైపు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మరోవైపు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, ఆయన కుమారులు తమ మద్దతుదారులను గెలిపించుకునేందుకు చేసిన ప్రయత్నంలో ముప్పేట దాడి జరిగినప్పటికీ దీటుగా ఎదుర్కొని అధికార పార్టీ కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని చాటుకోగలిగింది. దీనితో కాంగ్రెస్ పార్టీలో సంబరాలు మిన్నంటాయి..

### కాంగ్రెస్ అధిపత్యాన్ని దెబ్బతీసిన "డబల్ గేమ్"..

నిజానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో మరో 20 సీట్లకు పైగా అదనంగా గెలవాలి.. కానీ పలుచోట్ల ఇద్దరు అభ్యర్థులు రంగంలో ఉండడం ఆ పార్టీని దెబ్బతీసి బీఆర్ఎస్ కు ఆస్థానం వెళ్ళిపోయేలా చేసింది. నేతల మధ్య సమన్వయం లేకపోవడం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారిని బుజ్జగించి ఒక్కరే పోటీలో ఉండేలా చూడకపోవడంతో కొంతమేరకు నష్టం జరిగింది. దీనిని బిఆర్ఎస్ పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంది. ఫలితంగా కాంగ్రెస్ కొన్ని స్థానాలను కోల్పోయింది. కొన్నిచోట్ల బీఆర్ఎస్ కాంగ్రెస్ కు ఊహించని షాక్ ఇచ్చింది. ఎమ్మెల్యే స్వగ్రామమైన వీర్లపల్లిలో ఆ పార్టీ అభ్యర్థి గెలవకపోవడం, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభ్యర్థి విజయం సాధించడం ఇందుకు ఉదాహరణ. ఇక బీఆర్ఎస్ లో కుమ్ములాటలు కూడా ఆ పార్టీకి చేటు తెచ్చాయి. ఎమ్మెల్సీ వర్గం, మాజీ ఎమ్మెల్యే వర్గం అంటూ రెండు వర్గాల ప్రతినిధులు రంగంలోకి దిగడంతో అది కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారింది. ఈ క్రమంలో కొన్ని స్థానాలు కాంగ్రెస్ కు కలిసి వచ్చాయి. ఏది ఏమైనా నియోజకవర్గంలో జరిగిన తొలి ఎన్నికల్లో ఘన విజయాన్ని చాటి రెండు, మూడు విడతల్లో కాంగ్రెస్ పార్టీ ఉత్సాహంగా పనిచేసేలా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తనదైన ముద్రవేశారు. నియోజకవర్గం నుంచి అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇచ్చారు. మరోసారి శభాష్ శంకర్ అనిపించుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం గెలిచిన ఓడిన వారికి తీసుకుంటే కాంగ్రెస్ దే "పై "చేయి..

# జూకల్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## జుకల్ సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 12,** జూకల్ గ్రామాన్ని మండలంలోని అన్ని గ్రామాల కంటే ఎక్కువ అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ రాళ్ల బండి ఐలమ్మ అన్నారు. ఈ మేరకు సర్పంచ్ గా గెలుపొందిన మొదటిసారి ఆమె శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి తనను గెలిపించిన గ్రామస్తులకు ఆమె పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తనతో సహకరించిన ప్రజలతో పాటు గ్రామస్తులు అందర్నీ సమాన దృష్టతో చూసి అన్ని బస్తీల్లో అభివృద్ధి పనులను చేయిస్తానని ఆమె అన్నారు ఎన్నికలు అయిపోయాయి ఫలితాలు వచ్చాయి ఇక గ్రామంలో రాజకీయాలు వీడి అందరూ అభివృద్ధి వైపే సాగాలని ఆమె కోరారు గ్రామంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆ సమస్య పరిష్కారం అయ్యేటట్టు చూసి ప్రజలందరి మన్నలందు కుంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆమె అభిమానులు పాల్గొన్నారు.

# అదే దూకుడు..
# అదరగొట్టిన అశోకుడు..

"లింగారెడ్డిగూడెం అశోక్" @ ఉప సర్పంచ్.. - వార్డు సభ్యుడుగా ఘనవిజయం..

లింగారెడ్డి గూడ ఉప సర్పంచ్ గా ఎన్నిక.. - ఎమ్మెల్యే శంకర్ ఆశీస్సులతో ఎగిరిన అశోక చక్రం..

-లింగారెడ్డిగూడెం ద్వితీయ పౌరుడిగా అశోక్ కు పట్టం..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఆటా నాదే..వేటా నాదే..అంటూ రంగంలోకి దిగాడు.. వార్డు సభ్యుడిగా పోటీలో ఉన్నాడు.. మరోవైపు సర్పంచ్ అభ్యర్థికి పూర్తిస్థాయిలో సహకారం అందించి అతని గెలుపుకు కృషి చేశాడు..తాను కూడా వార్డు సభ్యుడిగా విజయం సాధించి ప్రస్తుతం పల్లె ద్వితీయ పౌరుడిగా ఎన్నికయ్యాడు.ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు అశోక్ ప్రస్థానం ఇది. మొదటినుంచి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అన్ని విధాలా అండగా ఉంటూ నాయకుడిగా తనదైన ముద్ర వేసిన లింగారెడ్డిగూడెం అశోక్ సర్పంచిగా పోటీ చేయాలని ఆలోచించినప్పటికీ గ్రామంలో రిజర్వేషన్ కేటగిరీ కింద ఆ స్థానం ఎస్సీలకు వెళ్లడంతో వార్డు సభ్యుడిగా పోటీ చేశాడు.అభ్యర్థి ఎంసీ రాజుకు అన్ని విధాల సహకరించి అతని గెలుపుకు కృషి చేయడమే కాకుండా వార్డు సభ్యుడిగా విజయం సాధించి భేష్ అనిపించుకున్నాడు. గ్రామ సర్పంచ్ విజయం కోసం చిత్తశుద్ధితో శ్రమించిన అశోకుడిని డిప్యూటీ సర్పంచిగా వార్డు సభ్యులు ఏకగ్రీవంగా బలపరిచారు.దీనితో ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి..
### - లింగారెడ్డిగూడెం అశోక్

లింగారెడ్డిగూడెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా లింగారెడ్డిగూడెం గ్రామ ఉప సర్పంచ్ "లింగారెడ్డిగూడెం అశోక్" అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులు తనకు ఉన్నాయని, ఆయన అండతో, సర్పంచ్ పిసి రాజుకు అండగా ఉంటూ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.తనను ఓటు వేసి గెలిపించిన గ్రామ ఓటర్లు, అదేవిధంగా ఉపసర్పంచ్ కావడానికి తనకు మద్దతు ఇచ్చిన వార్డు సభ్యులందరికీ,గ్రామ పెద్దలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చెల్లా శ్రీకాంత్ రెడ్డి తదితర మిత్ర బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తన ఉన్నతికి మొదటి నుంచి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆయన మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# పీర్లగూడ గ్రామ అభివృద్ధికి కృషి..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

ఎమ్మెల్యేను సన్మానించిన పీర్లగూడ సర్పంచ్ షమీమ్ బేగం..

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని కలుసుకున్న సర్పంచ్ షమీం బేగం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పీర్లగూడ గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని పీర్లగూడ నూతన సర్పంచ్ గా ఎన్నికైన షమీం బేగం ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు. అనంతరం షమీం బేగం ఆమె కుమారులు నవాజ్ గోరీ,ఖాదర్ గోరి తదితర సోదరులు కలిసి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా షమీం బేగం అలాగే డిప్యూటీ సర్పంచ్,వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని కూడా కలిసి కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ అవకాశం కల్పించినందుకు మా గెలుపుకు సహకరించినందుకు ఇద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఖాదర్ గోరి తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిను సర్పంచ్ వార్డ్ మెంబర్లను సన్మానించారు. పిర్లగూడ అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ షమీం బేగం డిప్యూటీ సర్పంచ్ చెక్కల సిద్దయ్య వార్డ్ మెంబర్లు గుంటి నిర్మలమ్మ గుంటి హంసమ్మ విజయలక్ష్మి జంగయ్య ఇమ్రాన్ గోరి తోపాటు నవాజ్ గోరి
బ్రదర్స్ పైల్వాన్ గోరి బ్రదర్స్ ఆసిఫ్ గోరి బ్రదర్స్ తాహెర్ గోరి బ్రదర్స్,అర్షద్,ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.కృష్ణ మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు ఖాదర్ గోరీ మాట్లాడుతూ,మా అమ్మ గారైన
షమీం బేగం ను పిర్లగూడెం ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రజల రుణం తీర్చుకుంటాము అని ప్రభుత్వ నిధులతోపాటు నవాజ్ గోరి బ్రదర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామ అభివృద్ధికి సహకారం అందించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పెద్దరికం పక్కనపెట్టి అమానుష దాడులా..!

ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య, తాలూకా అధ్యక్షుడు మంగ వెంకటేశం

దినేష్ సాగర్ ను పరామర్శించిన ముదిరాజ్ సంఘం ప్రజాస్వామ్యంలో దాడులు సిగ్గుచేటు

ముదిరాజ్ కులం పేరుతో దూషించడం అమానుషం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పెద్దరికం పక్కనపెట్టి అమానుషంగా దాడులు చేస్తూ కులం పేరుతో దూషించి హింసించడం ఇంత మాత్రం తగదని ఇది చాలా అమానుషమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య,షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేశం ముదిరాజ్ లు అన్నారు. శుక్రవారం షాద్ నగర్ బిఆర్ఎస్ నాయకుడు దినేష్ సాగర్ ను షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు పెద్ద ఎత్తున పరామర్శించారు. కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేటలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారులు రవి యాదవ్ మురళి యాదవ్ తదితర అనుచరుల దాడి సమాచారం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు ఈ సంఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా ముజర సంఘం పెద్దలు పద్మ కృష్ణయ్య ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు మేకల వెంకటేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ అశోక్ ముదిరాజ్ పిట్టల అంజయ్య ముదిరాజ్ కొండ యాదయ్య ముదిరాజ్ జంగయ్య ముదిరాజ్ శేఖర్ ముదిరాజ్ కిరణ్ ప్రసాద్ బాలరాజు సంఘం సభ్యులు తదితరులు దినేష్ సాగర్ ను ఆయన స్వగృహంలో పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ,ఈ దాడులను ప్రజలు గమనిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులను తీవ్రంగా ముదిరాజ్ సంఘం ఖండిస్తుందని అన్నారు.న్యాయ పోరాటంతోనే సరైన సమాధానం చెబుతామని వారు తెలిపారు.ముదిరాజ్ కులం పేరిట దూషించారని ఇది సరైన పద్ధతి కాదని వారు హితవు పలికారు.పార్టీలకు అతీతంగా ముదిరాజులు అంతా ఏకం కావాలని ఈ సంఘటనను రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించేలా చేయాలని వారు పిలుపునిచ్చారు.బీసీ సంఘాలు సైతం ముక్తకంఠంతో దీనిని ఖండించాలని వారు పిలుపునిచ్చారు. కులం పేరుతో దూషించడం పట్ల వారు మర్యాద దక్కదని హెచ్చరించారు.



# పెద్ద షాపూర్ గ్రామాభివృద్ధి తన లక్ష్యం
### -సర్పంచ్ సత్యనారాయణ సునీత గౌడ్





**ప్రజావినికిడి,(శంషాబాద్):డిసెంబర్ 12:** పెద్ద షాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ సునీత గౌడ్ అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఆమె తన వార్డు సభ్యులతో కలిసి శుక్రవారం నాడు అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాన్ని తీసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమస్యలన్నీ ముందుగా గుర్తించి వాటిని ఎలా పరిష్కరించాలని విషయాన్ని తన సహచర వార్డు సభ్యులతో చర్చించి ఆయా అవార్డులకు సంబంధించిన ప్రజలను కూడా అభిప్రాయాలు తీసుకుని ఆ పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఎన్నికలు జరిగేంత వరకే గ్రామంలో రాజకీయాలని ఎన్నికలు జరిగిపోయాయి ఫలితాలు వచ్చాయి ఇక రాజకీయాలన్నీ మర్చిపోయి అభివృద్ధిపైనే దృష్టి సాదించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.ఉప సర్పంచ్ ఎన్నిక విషయంలో కూడా సభ్యులందరికీ సమాలోచనలు జరుపుతున్నట్టు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉంది డ్రైనేజీ ఇంకా ఎక్కడెక్కడ పూర్తి చేయాలి పాఠశాలలో ఉన్న సమస్యలు ఏమున్నాయో గుర్తించి వాటిని అంచలంచలుగా పూర్తిచేసే షాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని తన లక్ష్యమని తప్పకుండా అన్ని పనులు పూర్తి చేసి పెద్ద షాపూర్ గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామంగా నిలవాలని లక్ష్యంతో ఉన్న తనకు వార్డు సభ్యులందరూ గ్రామ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు తన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలిపించిన గ్రామస్తులందరికీ ఆమె పేరున పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు గ్రామంలోని వివిధ వార్డులకు చెందిన స్థానికులు స్థానిక నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కంచుకోట శ్రీరంగాపురం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

సర్పంచ్ బ్యాగరి మల్లేష్,ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తఫాలను అభినందించిన ఎమ్మెల్యే..

గెలుపుకు శ్రీకారం చుట్టిన సయ్యద్ సాదిక్ తదితర గ్రామ నేతలకు అభినందన..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కాంగ్రెస్ పార్టీకి కంచుకోటశ్రీరంగాపురం గ్రామమని ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధిపరిచేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా సర్పంచ్ బ్యాగరి మల్లేష్,ఉప సర్పంచ్ సయ్యద్ ముస్తఫా ఎంపికైన నేపథ్యంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వద్దకు వచ్చి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. అదేవిధంగా గెలుపు కృషిచేసిన సీనియర్ నేత సయ్యద్ సాదిక్ ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామస్తులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గెలుపుకు సహకరించారని వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలిపారు గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# భవ్య గ్రామర్ హైస్కూల్ లో సైన్స్ ఫెయిర్



**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ ఆదర్శ నగర్ రోడ్ నం.02లోని భవ్య గ్రామర్ హైస్కూల్ లో శనివారం రోజు సైన్స్ ఫెయిర్ 2025 ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ శ్రీమతి దేవిరెడ్డి కమల హాజరయ్యారు.
కార్యక్రమం దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, మోడల్స్,టెక్నాలజీ ఆధారిత ప్రయోగాలు, పర్యావరణ పరిరక్షణ సందేశాలు,ట్రాఫిక్ అవగాహన మోడల్స్, ఆధునిక నగర నిర్మాణ నమూనాలు వంటి అనేక వినూత్న ప్రదర్శనలను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం,టీమ్ వర్క్‌ను నిశితంగా తెలుసుకొని ప్రశంసలు అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "ప్రస్తుత యుగంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం దేశ అభివృద్ధికి కీలకం. పాఠశాల స్థాయి నుంచే ఇలాంటి సైన్స్ ఫెయిర్ల ద్వారా విద్యార్థుల్లో ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెరుగుతుంది. భవిష్యత్ సైంటిస్టులు, ఇంజనీర్లు, పరిశోధకులు ఇలాంటి కార్యక్రమాల ద్వారానే తయారవుతారు" అని పేర్కొన్నారు.విద్యార్థుల ప్రతిభను మరింతగా ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ తోడ్పాటుకు సిద్ధంగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రాజ్యలక్ష్మి, కరస్పాండెంట్ హనుమంత్ రావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అంజయ్య సామ్రాజ్యంలో "నవీనుడి" కుంపటి..

**ఏకులా వచ్చాడు.. మేకులా దించాడు..**

**షాద్ నగర్ బీఆర్ఎస్ లో నవీన్ రెడ్డి వర్సెస్ అంజయ్య యాదవ్**

**బహిరంగంగా మారిపోయిన అంతర్గత కుమ్ములాటలు..**

**సర్పంచ్ ఎన్నికల్లో రెండు వర్గాల నుంచి అభ్యర్థులు పోటీ..**

**పంచాయితీ ఎన్నికలలో ఇద్దరి మధ్య మొదలైన వివాదం..**

**ఎమ్మెల్సీ అనుచరులపై దాడి.. తీవ్రంగా ప్రతిఘటన..**

**ఎన్నికల రోజు డైరెక్టుగా అంజయ్య దుమ్ము దులిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**బీఆర్ఎస్ లో ముదిరిన రాజకీయం.. వర్గాలుగా చీలిక**

**నిశ్శబ్దంగా గమనిస్తున్న టిఆర్ఎస్ అధిష్టానం..!**

**బుజ్జగిస్తారా వేటు వేస్తారా..?**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కాంగ్రెస్ లో ఉన్న ఒక నాయకుడిని గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రయోజనం కోసం రంగంలోకి తెచ్చారు. అతనికి పార్టీలో ఇవ్వాల్సినంత ప్రాధాన్యత ఇచ్చారు.ఏకులా వచ్చాడు..అగ్ర నేతల అండతో ఎమ్మెల్సీ పదవిని పొంది మేకుగా మారాడు..సర్పంచ్ ఎన్నికల్లో తన అభ్యర్థులను అంజయ్య యాదవ్ అభ్యర్థులకు పోటీగా నిలబెట్టడమే కాకుండా డైరెక్ట్ గా మాజీ ఎమ్మెల్యేనే కాదు కాదు అతడి కుటుంబాన్నే టార్గెట్ చేసి దుమ్ము దులిపేశాడు..పార్టీని రెండు ముక్కలుగా చీల్చేశాడు..అతను ఎవరో కాదు.. పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి.. కేవలం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఆయన కుమారుల సామ్రాజ్యంగా ఉన్న బీఆర్ఎస్ లో నవీన్ రెడ్డి కొత్త కుంపటిగా మారాడు..మాజీ ఎమ్మెల్యే వర్గం కంటికి కునుకు లేకుండా చేస్తున్నాడు..ఒక్కసారి బీఆర్ఎస్ ను డిఫెన్స్ లో పారేసిన షాద్ నగర్ గులాబీ తాజా రాజకీయ పరిణామాల గురించి చెప్పుకుంటే..

### వచ్చాడు.. గెలిచాడు..

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ జడ్పిటిసిగా గెలిచి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ పదవిని పొంది తన స్థాయిని అత్యంత వేగంగా పెంచుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పోటీగా టికెట్ ఆశించాడు. అయితే కాంగ్రెస్ అధిష్టానం వీర్లపల్లి శంకర్ వైపే మొగ్గు చూపడంతో అప్పటికే తటస్థంగా ఉన్న అతడు పార్టీని వీడి బయటికి వచ్చాడు. కొత్తూరు,నందిగామ మండలాలలో ఓటు బలం ఉన్న నవీన్ రెడ్డి తమ వైపు ఉంటే ప్రయోజనం చేకూరుతుందని ఆశించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ గత ఎన్నికలకు ముందు నవీన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాడు. పార్టీలోకి వచ్చిన నవీన్ రెడ్డి ఓట్ల పరంగా కొంత ప్రభావం చూపినా అంజయ్య యాదవ్ ని గెలిపించలేకపోయాడుతరువాత నేరుగా కేటీఆర్ ని కలిసి ఎమ్మెల్సీ టికెట్ తీసుకొని ఎమ్మెల్సీగా గెలిచి చూపించాడు. ఎడారిలో ఒయాసిసులా కాంగ్రెస్ ప్రభుత్వంలో గొప్ప విజయాన్ని సొంతం చేసుకొని కెసిఆర్ కు బహుమతిగా ఇచ్చిన నవీన్ రెడ్డి చరిష్మా అధిష్టానాల్లో కీలకమైంది.అక్కడి నుంచి నియోజకవర్గంలో క్రమంగా తన ఉనికిని పెంచుకుంటూ అంజయ్య యాదవ్ వర్గాన్ని చీల్చి తనకంటూ ప్రత్యేక వర్గాన్ని పార్టీలో తయారు చేసుకున్నాడు. మొదటినుంచి ఈ పార్టీలో రెండు వర్గాలుగా ఉన్నప్పటికీ బహిరంగంగా ఎవరిని ఎవరు మాటలు అనుకున్నది లేదు. కానీ సర్పంచ్ ఎన్నికలు వచ్చేసరికి ఒక్కసారిగా అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. వారిద్దరి మధ్య ఉన్న అగాధ ఒక్కసారిగా బయటపడింది.

### ఇలా మొదలైంది..

ముందు అనుకున్నట్లే క్రమంగా తన ఉనికిని పెంచుకునే ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో తనకంటూ ప్రత్యేకంగా వర్గాన్ని ఏర్పాటు చేసుకొని వారిని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులుగా నిలబెట్టారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వర్గం కూడా తమ అభ్యర్థులను నిలబెట్టింది.దీనితో కాంగ్రెస్– బీఆర్ఎస్ అని కాకుండా బీఆర్ఎస్–బిఆర్ఎస్ మధ్యనే అంతర్గత పోటీ మొదలైంది. అక్కడితో ఆగకుండా అంజయ్య యాదవ్ స్వగ్రామమైన ఎక్లాస్ ఖాన్ పేటలో కూడా తన అభ్యర్థి పశువుల ప్రవీణ్ ను ఎమ్మెల్సీ నిలబెట్టడం,అతనికి మద్దతుగా ఎమ్మెల్సీ అనుచరులు దినేష్, మధుసూదన్ రెడ్డి, సుధీర్ లు గ్రామానికి వెళ్లడం,డబ్బులు పంచడానికి వచ్చారంటూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య కుమారులు, అనుచరులు వారిపై పెద్ద ఎత్తున దాడికి పాల్పడడం, వాహనాలు ధ్వంసం చేయడం విభేదాలను తారాస్థాయి చేర్చింది. తన అనుచరులపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య కుమారులు దాడికి దిగడంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కోపోద్రిక్తుడయ్యాడు. చివరికి పంచాయతీ ఎన్నికల సందర్భంగా మీడియా ముందు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి డైరెక్ట్ గా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను,ఆయన కుమారులను,పనిలో పనిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కూడా సయోధ్య చేసుకున్నాడని టార్గెట్ చేసి ఇష్టారాజ్యంగా తిట్టడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.అంతేకాదు పోలీసులను కూడా తన వాగ్దాటితో ఎమ్మెల్సీ టార్గెట్ చేశాడు.వయసులో పెద్దవాడైన మాజీ ఎమ్మెల్యే అని సైతం వాడు– వీడు అంటు సంబోధించడం అంజయ్య యాదవ్ వర్గానికి ఆగ్రహం తెప్పించింది.దీనితో సామాజిక మాధ్యమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఇష్టారాజ్యంగా దుమ్మెత్తిపోయడంతో వీళ్ళ విభేదాలు తారాస్థాయికి చేరాయి.

### షాద్ నగర్ లో బీఆర్ఎస్ రెండు ముక్కలు..

ప్రస్తుతం షాద్ నగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధిపత్యానికి గండి పడింది.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కారణంగా పార్టీ రెండు ముక్కలైంది. ఇంతకాలం అంతర్గతంగా ఉన్న విభేదాలు సర్పంచ్ ఎన్నికలతో పూర్తిగా బట్టబయలు అయిపోయాయి.గులాబీ పార్టీలో నాయకులు రెండుగా చీలి బజారుకెక్కి కొట్టుకోవడంతో పార్టీకి తీరని నష్టం చేసే అంశం.ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బీఆర్ఎస్ కు మరిచిపోలేని అభిమానులు ఉన్నారు.వీరిలో అంజయ్య యాదవ్, ఆయన కుమారుల తీరు పట్ల ఆగ్రహంతో ఉన్న చాలామంది నవీన్ రెడ్డి వర్గంలో చేరారు.దీనితో పార్టీలో రెండు వర్గాలు ఏర్పడ్డాయి.రేపు రాబోయే జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలైనా, మున్సిపల్ ఎన్నికలైనా ఈ మంట మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. మరోవైపు అంజయ్య యాదవ్ కు పోటీగా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది.దీనితో ఇక్కడ యుద్ధం తప్పేలా లేదు.అయితే ఈ పార్టీ చీలికల పట్ల కాంగ్రెస్ పార్టీలో సంతోషం కనిపిస్తుంది. వీళ్ళు ఎంతగా చీలిపోతే అంతగా తమకు ప్రయోజనం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుంది.వరుస ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆసక్తికరంగా మారిన ఈ రాజకీయ యుద్ధక్షేత్రంలో ఎవరు గెలుస్తారో..ఎవరు నిలుస్తారో..ఇలాంటి రాజకీయ పరిణామాలను చూడాల్సి వస్తుందో.. వేచి చూడాలి..గులబిదలలో రెండు వర్గాలు బజారుకెక్కి కొట్టుకోవడంతో అధిష్టానం ఈ పరిణామాలను నిశ్శబ్దంగా గమనిస్తుంది.ఈ అంశంపై అధిష్టానం వీరిని బుజ్జగిస్తుందా లేక ఎవరిపైన వేటు వేస్తుంది అన్నది కూడా రాజకీయ విశ్లేషకులు సంశయం వ్యక్తం చేస్తున్నారు

# పోలీసూ,, అదిరింది బాసూ,,

**షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మచ్చుకైనా ఒక్క కేసు..?**

**ఎలక్షన్ జీరో కేసులతో రికార్డ్**

**పంచాయితీ ఎన్నికల్లో పూర్తిస్థాయిలో శాంతి వాతావరణం..**

**ఒక్క వివాదం కూడా లేకుండా పూర్తయిన పంచాయతీ ఎన్నికలు..**

**ప్రశంసలు అందుకుంటున్న షాద్ నగర్ పోలీసులు..**

**కీలకంగా వ్యవహరించిన ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సిఐ విజయ్ కుమార్..**

**వివాదాస్పద గ్రామాల్లోనూ ప్రశాంతంగా ఎన్నికలు..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఎన్నికలు అంటేనే వివాదాలు.. ఘర్షణలు..కేసులు.. అరెస్టులు..అభ్యర్థులు కావచ్చు..వాళ్ళ అనుచరులు కావచ్చు.. గెలుపు కోసం కుమ్ములాడుకోవడం ఫలితాల కోసం సిగపట్లు చాలా చోట్ల చూశాం..షాద్ నగర్ నియోజవర్గం ఒకప్పుడు అయితే అందుకు పెట్టింది పేరు..కానీ ఎన్నికల్లో తీరు మారింది..ఒక్క వివాదం లేకుండా.. ఒక్క కేసు కూడా నమోదు కాకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది.. వ్యూత్మకంగా వ్యవహరించిన పోలీసులు వివాదాలకు తావు లేకుండా ఎన్నికల ఘట్టాన్ని పూర్తి చేయగలిగారు.ఈ క్రమంలో షాద్ నగర్ పోలీసులు ప్రశంసలు అందుకుంటున్నారు. ఒక్కసారి గతాన్ని, వర్తమానాన్ని తరచి చూస్తే

### నిన్న ఇలా..

షాద్ నగర్ నియోజకవర్గంలో సమస్యాత్మక గ్రామాలు చాలా ఉన్నాయి. ఎన్నికల తరుణం వచ్చిందంటే చాలు వివాదాలతో, ఘర్షణలతో గ్రామాలు అట్టుడికి పోవడం సర్వసాధారణంగా కనిపించేది.గతంలో ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద,చించోడు, కందివనం,దేవునిపల్లి, ఎలికట్ట,ఉమ్మడి కొందుర్గు మండలంలో పెద్ద ఎల్కిచర్ల,చిన్న ఎల్కిచెర్ల,ఎదిర,రేగడి చిలకమర్రి,ముట్పూర్, మహదేవ్పూర్, ఉమ్మడి కొత్తూరు మండలంలో చేగుర్, గూడూర్,మల్లాపూర్, ఇనుముల నర్వ అలాంటి గ్రామాలలో పెద్ద ఎత్తున వివాదాలు,ఘర్షణలు జరిగాయి.పలు కేసులు నమోదు కావడం తో ఈ నియోజకవర్గంలో 36 గ్రామాలు సమస్యాత్మక గ్రామాలుగా అప్పట్లో పోలీసులు గుర్తించారు. ఇప్పటికీ నియోజకవర్గంలో అవే సమస్యాత్మక గ్రామాలుగా ఉన్నాయి. ఏ ఎన్నికలు జరిగినా పోలీసులు ఆయా గ్రామాల మీద ప్రత్యేక దృష్టి పెట్టి టికెటింగ్ నిర్వహించడం సర్వసాధారణంగా వస్తుంది.ఫరూక్ నగర్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని సమస్యలుగా గ్రామాలలో ఇలాంటి గొడవలు ఘర్షణలు వివాదాలు లేకుండా ఎన్నికలను సజావుగా సాగించి పోలీస్ స్టేషన్ ఇప్పుడు రికార్డుకు ఎక్కింది.ఈ ఎన్నికల్లో కూడా అది పునరావృతమైంది. ఇక ఎన్నికల విషయానికొస్తే..

### పోలీస్ స్టోరీ..

పోలీసులు తలుచుకుంటే ఎలాంటి కేసునైనా చేధిస్తారు అనేది ఇప్పటిదాకా విన్నమాట..కానీ అదే పోలీసులు తలుచుకుంటే ఎన్నికలను కూడా ప్రశాంతంగా ముగించగలరు..ఇది ఉన్న మాట.. ఎందుకంటే ఈ ఎన్నికల్లో షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ వ్యూహాత్మకంగా, చాకచక్యంగా వ్యవహరించారు. ఫరూక్ నగర్ మండలంలో సమస్యాత్మక గ్రామాలపై దృష్టి పెట్టడంతో పాటు వివాదాలకు ఆస్కారం ఉన్న గ్రామాలపై కూడా నిఘా వేసి ఉంచారు. ఎక్కడ ఎలాంటి వివాదానికి ఆస్కారం ఉన్న ముందుగా వెళ్లి అక్కడ సమస్యను పరిష్కరించే వివాదాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.దీనికి తోడు గ్రామాలలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ను రంగంలోకి దించి అభ్యర్థులు ఎలా మసులుకోవాలి.. ప్రజలు ఎలా బాధ్యతగా ఉండాలి.. ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి.. అన్న అంశాలపై గ్రామస్తులకు గ్రామపంచాయతీ ఎన్నికలకు ముందే ఫార్వర్డ్ మార్చ్ అవగాహన కల్పించారు. వివాదాస్పద వ్యక్తులను ముందుగానే గుర్తించి వారిని బైండోవర్ చేసి గొడవలకు పాల్పడకుండా కట్టడి చేశారు.ఎన్నికలకు రెండు రోజుల ముందు నుంచే గ్రామాలలో తిరిగి గ్రామాలను తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఎన్నికల రోజున ఉదయం 7 గంటల నుంచి రాత్రి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో అప్రమత్తమై పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేశారు.సామాజిక మద్యమాల్లో కూడా అభ్యర్థులు పోటీదారులు ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముందుగానే హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలను పిలిచి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.సాధారణ సమయాల్లో నమోదయ్యే కేసుల కంటే ఎలక్షన్లలో నమోదయ్యే కేసులో చాలా తీవ్రంగా ఉంటాయని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం చాలా కష్టమని తమ మాటలు అర్థం చేసుకోకపోతే నష్టం జరుగుతుందని పోలీసులు చెప్పిన మాటలు పల్లె





జనులు బాగా ఆకలింపు చేసుకున్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క కేసు లేకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం ప్రశంసలు అందుకుంటుంది.ఇది చూసిన జనం పోలీసూ..అదిరింది బాసు..అంటూ ప్రశంశిస్తుండడం విశేషం.ఎసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది సహకారం అదేవిధంగా ప్రజల సహకారం అన్ని వేరసి ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి.ఫలితాలు వెలువడ్డాయి. మొట్టమొదటిసారిగా రికార్డు పరంగా ఎలక్షన్లలో ఒక్క కేసు కూడా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో నమోదు కాలేదు ప్రస్తుతం జీరో కేసులు.ఈ సందర్భంగా సిఐ విజయ్ కుమార్ తో మీడియా మాట్లాడగా ఆయన స్పందిస్తూ ప్రజల సహకారం మరువలేనిదని శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## సఖి బజార్ ఎగ్జిబిషన్

# మొదటి రోజు విశేష స్పందన



**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో ఈనెల 12,13వ తేదీలలో జరుగుతున్న సఖి బజార్ రెండవ వార్షికోత్సవం,క్రిస్మస్, సంక్రాంతి ఎడిషన్ ఎగ్జిబిషన్ మొదటి రోజు విశేష స్పందన లభించింది. ఈ ఎగ్జిబిషన్ ను శుక్రవారం నాడు మొదటి రోజు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిని నటి రేణు దేశాయ్ ప్రారంభించారు. ఈ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆమె కోరారు. అనంతరం సఖి బజార్ నిర్వాహకులు శ్రీగిరి తరుణి,వెంకట మాధవరెడ్డి, మాట్లాడుతూ,ఈ ఎగ్జిబిషన్ లో అన్ని రకాల డ్రెస్సెస్, జ్యువలరీ,హోమ్ డెక్కర్స్,ఫుట్వేర్, శారీలు,పిల్లలు ఆడుకోవడానికి కిడ్స్ జోన్,ఫుడ్ ఫెస్టివల్, లైవ్ బ్యాండ్ విత్ ఓపెన్ మైక్,మిగతా అన్ని ఐటెంలు ఉన్నాయని అన్నారు. ఇంకా ఒక్కరోజే ఉంది కాబట్టి ఈ పరిసర ప్రాంత ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## సరూర్నగర్ ఇండోర్ స్టేడియం గౌండ్ లో

# ఘనంగా మేరీ క్రిస్మస్ వేడుకలు

### హాజరైన మధుయాష్కి గౌడ్..



**ప్రజావినికిడి ,(ఎల్బీనగర్):**
సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో నిర్వహించిన మేరీ క్రిస్మస్ వేడుకలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రాజ్యాంగం అన్ని మతాల ప్రజలకు సమాన హక్కులను ప్రసాదించిందన్నారు. తమకు నచ్చిన మతాన్ని పాటిస్తూ ఆ మతం గురించి స్వేచ్ఛగా చెప్పుకునే హక్కు ఉందన్నారు. కానీ దేశంలో మతపరమైన విభజన రాజకీయాలలో నడుస్తున్నాయని.. ప్రజల మధ్య వైశ్యమాలు పెంచుతున్నారని పేర్కొన్నారు. మణిపూర్ లో జరిగన అల్లర్లే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ విభజన రాజకీయాలను అడ్డుకొంటూ అన్ని మతాల హక్కులను కాపాడుతుందని పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని, వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బిషప్ దయానంద్,రెవరెండ్ మోజస్,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి వేణుగోపాల్ యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, నాయకులు శరత్, గణేష్ రెడ్డి,దాము మహేందర్ యాదవ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.





## చనుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం వేగం...



**డిసెంబర్, 12 ప్రజావినికిడి**
అనంతగిరి మండలం చనుపల్లిలో సర్పంచి ఎన్నికల ప్రచారం శుక్రవారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, అధికారపార్టీకి చెందిన అభ్యర్థి గెలిస్తే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థి ముస్కు శ్రీలత రెడ్డి తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తుపై వార్డు మెంబర్ల గుర్తులపై ఓటు వేయాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గ్రామ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, ఈ పథకాలే తమ అభ్యర్థుల విజయానికి కీలకం అవుతాయని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, మహిళలు, కార్యకర్తలు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో చనుపల్లిలో ఎన్నికల సందడి మరింత పెరిగింది.

## ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

### సుమోటోగా విచారణకు సిద్ధం




న్యూఢిల్లీ,**డిసెంబర్, 12 ప్రజావినికిడి** ,విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్లో అతిపెద్ద ఎయిర్లైన్స్గా ఉన్న ఇండిగో తన స్థాయిని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయో లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది. ్ర÷÷-లట్ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. పైలట్ డ్యూటీ, విశ్రాంతికి సంబంధించిన కొత్త నిబంధనలకు అనుగుణంగా ఎ÷-లానింగ్ లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధాన కారణం ఇదే అయి ఉండొచ్చన్న అంచనాకు అధికార వర్గాలు వచ్చాయి. ఇక డీజీసీఏ ఇప్పటికే ఇండిగో ప్రధాన కార్యాలయంలో కార్యకలాపాల పర్యవేక్షణకు ఇద్దరు ప్యానల్ సభ్యులను పంపించింది. ్ర÷÷-లట్ ఆపరేషన్స్, చెల్లింపులు, ప్యాసెంజర్లకు సహాయం అందించడం తదితర అంశాలను పర్యవేక్షిస్తోంది. ఇక ఇండిగో వ్యవహారాలను పర్యవేక్షించేందుకు డిప్యుటేషన్పై వెళ్లిన నలుగురు ఫ్లైట్ ఆపరేషన్ ఇన్స్పెక్టర్లపై కూడా వేటు పడింది. దీంతో పాటు సంస్థలోని సిబ్బంది నిర్వహణ, విధుల కేటాయింపు, డ్యూటీలకు సంబంధించిన కొత్త నిబంధనల కోసం సంస్థ ఏమేరకు సంసిద్ధంగా ఉందో తేల్చేందుకు నలుగురు సభ్యులతో ఓ కమిటీని కూడా ఏర్పాటయ్యింది.

## నేడు మెస్సీ ఫుట్బాల్ మ్యాచ్

### ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు

### పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్



హైదరాబాద్,**డిసెంబర్, 12 ప్రజావినికిడి** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷-జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

## నాలెడ్జ్, ఏఐ, ఎకానమీ

# హబ్ గా విశాఖ

### కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

విశాఖపట్టణం,**డిసెంబర్, 12 ప్రజావినికిడి**
ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే.. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం..




అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరుగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు.

## 15న సిఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ



హైదరాబాద్,**డిసెంబర్, 12 ప్రజావినికిడి** రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం

**డిసెంబర్, 12 ప్రజావినికిడి**
తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల




భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవరు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అభివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

## సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు

ముంబై,,**డిసెంబర్, 12 ప్రజావినికిడి** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం.



ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు.ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

## పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు

కర్నూలు, **డిసెంబర్, 12 ప్రజావినికిడి** వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవిస్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న



నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్టాల్లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమాజాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరించారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళానికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమాజాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతుందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు. వాల్మీకుల హక్కుల సాధన కోసం అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఆందోళనలను మరింత జోరుగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# మద్రాస్ హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది

## : సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

## విజయ్ పార్టీ కేసు.. మద్రాస్ హైకోర్టు పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**డిసెంబర్, 12 ప్రజావినికిడి**
మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టింగ్, విచారణకు సంబంధించి అనుసరిస్తున్న నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "అక్కడ ఏదో తప్పు జరుగుతోంది" అని వ్యాఖ్యానిస్తూ, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ చేసింది.నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి



సంబంధించిన కరూర్ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టులోని రెండు వేర్వేరు బెంచ్‌లు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సీబీఐ విచారణను మధురై బెంచ్ తిరస్కరించగా, కేవలం రోడ్‌షోలకు మార్గదర్శకాలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై చెన్నై బెంచ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణకు ఆదేశించడాన్ని అనుచితమని గతంలోనే సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి మాట్లాడుతూ, "హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది. మేం దీన్ని పరిశీలించాల్సి ఉంది" అని వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ఎన్.కె. కౌల్ వాదనలు వినిపిస్తూ.. ఈ ఘటనపై తాము ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్‌పై స్టేను ఎత్తివేయాలని కోరారు. అయితే, ముందుగా హైకోర్టు పనితీరుకు సంబంధించిన అంశాన్ని తేలుస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన ఈ తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

## కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?

న్యూఢిల్లీ, **డిసెంబర్, 12 ప్రజావినికిడి** ఓటర్ల జాబితాలో పేరు చేర్చుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది.సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు



అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# కొనసాగుతున్న కర్నాటకం

## వేడెక్కుతున్న విందు రాజకీయం

## ఎమ్మెల్యేలతో డికె డిన్నర్ మీటింగ్



బెంగళూరు,**డిసెంబర్, 12 ప్రజావినికిడి** కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్దరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తోన్న తరుణంలో ఈ బల ప్రదర్శనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మళ్ళీ అదే మిస్టేక్ చేస్తోన్న కాజల్..



హీరోలతో పోల్చుకుంటే హీరోయిన్స్ కి సినీ ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువ అనే చెప్పాలి. ముఖ్యంగా హీరోల వయసు 6 పదులు.. కాదు కాదు ఏడు పదుల వయసు దాటినా ఇంకా హీరోలుగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం పెళ్లయిన లేదా వారి సినిమాలు వరుసగా ఫ్లాప్ లైనా సరే ఇక మళ్ళీ వారికి అవకాశాలు రావు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అలాంటి జాబితాలోకి కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చందమామ, లక్ష్మీ కళ్యాణం, మగధీర వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి మరింత ఇమేజ్ దక్కించుకుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా చలామణి అయిన కాజల్ అగర్వాల్ సినిమా అవకాశాలు కాస్త తగ్గడంతో తన చిన్ననాటి స్నేహితుడిని ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది. పెళ్లయిన కొంతకాలానికే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇక వివాహం అనంతరం మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు రాలేదు. ముఖ్యంగా తెలుగులో అయితే ఈమెను పలకరించే వారే లేరు అనే కామెంట్లు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాంటి ఈమెకు ఇప్పుడు తెలుగులో వెబ్ సిరీస్ చేసే అవకాశం వచ్చింది.




# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రయిక్స్

## అఖండ-2లో బాలయ్య శివతాండవం

బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

# 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ




తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.

# స్టైల్ కా బాప్: అట్లీ+ బన్నీ = అంతకుమించి!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిస్ స్టార్ అనే ఇమేజ్ నుంచి ఐకాన్ స్టార్ గా ఎదిగాడు. కానీ బన్నీ స్టైలింగ్ లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. స్టైలింగ్ లో న్యూట్రెండ్ ఫాలో అవ్వడం...అందులో ఓ ట్రెండ్ ని సృష్టించడం అతడికే తెలిసిన టెక్నిక్. టాలీవుడ్ లో చాలా మంది హీరో లున్నా రు. రామ్ చరణ్, మహేష్, ఎన్టీఆర్ , ప్రభాస్ ఇలా పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్లే వీళ్లంతా. కానీ వాళ్లెవ్వరూ స్టైలింగ్ ను పెద్దగా అనుసరించారు. %ూశ్రీంశీ =ఝఆ% - కొడుకు కోసం కేకును తయారు చేసిన యంగ్ హీరో ఎక్కడైనా ఒకేలా: ఆన్ ది స్క్రీన్ తప్ప ఆఫ్ ది స్క్రీన్ లో ఆ రకంగా ఉండేందుకు ఆసక్తి చూపించారు. కానీ బన్నీ మాత్రం ఆఫ్ ది స్క్రీన్ లోనూ స్టైలింగ్ ను అనుసరించడంలో మాస్టర్. తెర ముందు ఎలా కనిపిస్తాడో? తెర వెనుక కూడా అంతే ఫ్యాషన్ తో స్టైలింగ్ ను ఫాలో అవుతాడు. అందుకే స్టైలిష్ స్టార్ అయ్యాడు? అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం అట్లీ దర్శక త్వంలో ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ ఎంత స్టైలిష్ గా కనిపిస్తాడు? అన్న దానిపై చర్చ జరుగుతూనే ఉంది. స్లిమ్ లుక్ లో బన్నీ: ఈ విషయంలో అట్లీ ఎంత మాత్రం రాజీ పడే దర్శకుడు కాదు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విదేశీ స్టూడియోల్లో బన్నీ స్టైలిష్ లుక్ కి సంబంధించిన ఎన్నో టెస్ట్ లు జరిగాయి. దీని వెనుక ఎంతో మంది డిజైనర్లు పని చేసారు. ఫైనల్ గా ఓ లుక్ డిసైడ్ అయింది. పాత్రకు తగ్గట్టు అట్లీ సంతృప్తి చెందే లుక్ ఒకటి రెడీ అయింది. సినిమాలో ఆ లుక్ ఎలా ఉంటుంది? అన్నది ఆసక్తికరం. తాజాగా బన్నీ పిక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఓ సినిమా ప్రమోషన్ లో పాల్గొనడంతో బన్నీ శారీరక కొలతల పరంగా చూస్తే ఇలా కనిపిస్తాడని అంచనా వేయొచ్చు. మునుపటి కంటే స్లిమ్ అయ్యాడు. గ్రే హెయిర్ స్టైల్ లో కనిపిస్తున్నాడు. నెక్ పై డిజైనర్ చైన్ లు ధరించాడు. ఇందు లో స్పష్టంగా అట్లీ డిజైన్ కనిపిస్తుంది. అట్లీ కూడా ఎంతో స్టైలిష్ గా ఉంటాడు. తెర వెనుక హీరో అయినా? స్టైలింగ్ లో అట్లీ ఎక్కడా తగ్గడు. వీలైనంత వరకూ మోడ్రన్ గా కనిపించడానికి ఆసక్తి చూపిస్తాడు. డిజైనర్ దుస్తులు...చైన్ల లు ధరిస్తుంటాడు. తాజాగా బన్నీ లుక్ చూస్తుంటే? అట్లీ టేస్ట్ స్పష్టంగా కనిపిస్తోంది అనొచ్చు.

# వ్యక్తిగత హక్కుల కోసం ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్ పిటిషన్



ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియాలో, ఈ-కామర్స్ వేదికలలో తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే పోస్టులు వైరల్ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆయా పోస్టులను వెంటనే తొలగించేలా ఆదేశించాలని, వాటిని ప్రచారంలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ తరఫున ఆయన న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. అభ్యంతరకర లింక్ లను కోర్టుకు సమర్పించాలని పవన్ కల్యాణ్ న్యాయవాదిని ఆదేశించింది. ఇందుకోసం రెండు రోజులు గడువు ఇచ్చింది. పిటిషనర్ కు అభ్యంతరకరమైన లింక్ లను ఏడు రోజుల్లోగా తొలగించాలని సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.గతంలో ఈ అంశంపైనే పలువురు సినీ ప్రముఖులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, మోహన్ బాబు, మంచు విష్ణు, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్, అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, శిల్పాశెట్టి, కరణ్ జోహార్, అనిల్ కపూర్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఇకపై టికెట్ రేట్లు పెంచం..

## నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు: మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613